పత్రికాప్రకటన కాకినాడ, 4.9.2020

జిల్లాలో ఇటీవల సంభవించిన వరదల వల్ల నిర్వాసితులైన కుటుంబాలల్లో 99 శాతం మందికి పునరావాస సహాయాల పంపిణీ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి తెలియజేశారు.

శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మురళీధరరెడ్డి జూమ్ యాప్ ద్వారా మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జిల్లాలో వరదల కారణంగా జరిగిన నష్టాల అంచనాలు, ప్రభావిత ప్రజలకు అందించిన సహాయ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో సంభవించిన గోదావరి వరదలు అత్యంత ఉధృత స్థాయిలో దాదాపు పది రోజుల పాటు కొనసాగడం వల్ల ప్రభావం, నష్టాలు తీవ్ర స్థాయిలో నమోదైయ్యాయన్నారు. గత నెల 17వ తేదీ సాయంత్రం 6 గం.లకు దవళేశ్వరం బారేజి వద్ద గరిష్ట స్థాయిలో 19.8 అడుగుల నీటి మట్టం నమోదు కాగా 3వ ప్రమాద హెచ్చిరిక జారీ చేయడం జరిగిందని, ఈ వరద ఉధృతి గత నెల 23వ తేదీ వరకూ కొనసాగడం వల్ల జిల్లాలోని 6 రెవెన్యూ డివిజన్ల పరిధిలో 27 మండలాల్లోని గ్రామాలు వరద ప్రభావానికి లోనైయ్యాయన్నారు. ప్రధానంగా ఎటపాక డివిజన్లో 4 మండలాల్లోని 57 గ్రామాలు, అమలాపురం డివిజన్లో 15 మండలాల్లోని 76 గ్రామాలు, రంపచోడవరం డివిజన్లో 31 గ్రామాలు వరద ప్రభావానికి గురికావడం జరిగిందన్నారు. 27 వరద తాకిడి మండలాల్లో దాదాపు 68 వేల మంది నిర్వాసిత ప్రజల కొరకు 137 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించామని, వీరందరికీ 7 లక్షల 12 వేల ఆహార పొట్లాలు, 47 లక్షల 94 వేల వాటర్ పాకెట్లు, లక్షా 82 వేల క్రొవ్వత్తులు పంపిణీ చేశామని ఆయన తెలియజేశారు. దురదృష్టవశాత్తు వరదల కారణంగా 5 వ్యక్తుల మరణాలు, ఇద్దరి గల్లంతు నమోదైయ్యాయన్నారు. వరద ప్రభావానికి గురైన సుమారు 68 వేల కుటుంబాలలో 67,192 కుటుంబాలకు ఇప్పటికే 25 కేజీల బియ్యం, కేజి కందిపప్పు, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, పామోలిన్ ఆయిల్ అందజేసి 99 శాతం సహాయ పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. వరద ప్రభావాలకు లోనైన కుటుంబాలకు 2 వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సహాయం క్రింద 12 కోట్ల 28 లక్షల 12 వేల రూపాయలు ప్రభావిత కుటుంబాలకు పంపిణీ చేసేందుకు నిధులు కోరుతూ ప్రతిపాదించామన్నారు. వరదల ఉధృతి కారణంగా 51 పశువుల నష్టం వాటిల్లగా, 207 పశువుల గల్లంతు కావడం జరిగిందన్నారు. అలాగే ముంపు పరిస్థితుల వల్ల 211 కచ్చా ఇళ్లు, 39 పూరిళ్లకు పాక్షిక నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో వరదల కారణంగా 4339.2 ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం జరిగినట్లు ప్రాధమికంగా గుర్తించగా, ఇప్పటి వరకు 3126.61 ఎకరాల్లో పంట నష్టాల గణన పూర్తి చేసామన్నారు. అలాగే 10624 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగినట్లు అంచనాకాగా, ఇప్పటి వరకూ 7811 హెక్టార్లలో నష్టాల మదింపు పూర్తియిందన్నారు. వివిధ రంగాల వారీగా జరిగిన నష్టాలను వివరిస్తూ వరదల వల్ల అత్యధికంగా ఆర్ అండ్ బి ఆస్తులకు 512 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందన్నారు. మొత్తం 632 కిమీ నిడివి రహదార్లకు ఉపరితల నష్టం, 4 చోట్ల గండ్లు, 95 చోట్ల చెట్లు కూలడం సంభవించిందన్నారు. గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు దాదాపు కోటి రూపాయల మేరకు నష్టం వాటిల్లగా 632 బోరుబావులకు ఫ్లషింగ్ అవసరమైందన్నారు. మత్స్యరంగంలో ఒక బోటు, ఒక వల నష్టం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో సుమారు కోటీ 5 లక్షల మేరకు అస్తులకు నష్టం జరిగిందన్నారు. వరద ముంపుకు లోనైన 112 గ్రామాల్లో స్పెషల్ శానిటషన్ డ్రైవ్ చేపట్టి, అంటు వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. వర ప్రభావ ప్రాంతాల్లో 331 వైద్య శిభిరాలు, 290 సంచార వైద్య శిభిరాలు నిర్వహించి 92,262 మందికి వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. అలాగే 54 పశు వైద్య శిభిరాలు నిర్వహించి దాదాపు 12 వేల పశువులకు వాక్సిన్లు వేసారన్నారు. జిల్లాలో వరద సహాయాల పంపిణీతో పాటు, నష్టాల పునరుద్దరణకు సత్వర చర్యలు చురుకుగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జాయింట్ కలెక్టర్

జి.లక్ష్మీశ సమావేశంలో పాల్గొంటూ వరదల కారణంగా పంటలు నష్టపోయిన సాగు రైతులు పరిహారాలను పొందడంలో ఇబ్బందులు ఎదురైతే 8886613611 నెంబరుకు ఫోన్ చేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు.

కోవిడ్ ఆసుపత్రులపై పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం –

జిల్లాలో కోవిడ్-19 చికిత్స అందించేందుకు అనుమతించిన 25 ప్రయివేట్ ఆసుపత్రులలో సేవలు, ఐసిఎంఆర్ ప్రమాణాల పాటింపు, రుసుముల వసూళ్లు, పారిశుద్యం, హెల్ప్ డెస్క్ ల నిర్వహణ, డాక్టర్లు, సిబ్బంది, మందుల లభ్యత, అగ్నిప్రమాదాల నివారణకు వ్యవస్థలు, ఆహార సరఫరా తదితర అంశాల అమలు పరిశీలనకు సీనియర్ అధికారులను పర్యవేక్షక అధికారులుగా నియమించామని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి తెలియజేశారు. కాకినాడలోని అసుపత్రులను జాయింట్ కలెక్టర్లు జి.లక్ష్మీశ, కీర్తి చేకూరి, బి.రాజకుమారి, కాకినాడ మున్సిపల్ కమీషనర్ దినకర స్వప్నిల్ పర్యవేక్షిస్తారని, రాజమండ్రిలోని ఆసుపత్రులను మున్సిపల్ కమీషనర్ అభిషిక్త కిషోర్, సబ్ కలెక్టర్ అనుపమ అంజలి, అమలాపురం లోని ఆసుపత్రులను సబ్ కలెక్టర్ హిమాంశు కౌశిక్ పర్యవేక్షిస్తారని ఆయ తెలిపారు. ఈ అధికారులు శనివారం ఉదయం జిల్లాలోని కోవిడ్-19 ఆసుపత్రులను సందర్శించి వసతులు, వైద్య సేవలు తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు.

(సమాచార శాఖచే జారీ)